స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

ఫైన్
సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల
పూర్తిగా/పాక్షికంగా కదులుతున్న పళ్ళతో బాధపడుతున్న వారికి అత్యాధునిక పద్ధతిలో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట.
ఇంప్లాంటేషన్.
ఎత్తుపళ్ళు, వంకరపళ్ళు సరిచేసే చికిత్స.
రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.
డా॥ SK. మహమ్మద్ అలి
16-1064, హోటల్ వెంకటరమణ ప్రక్క, నెల్లూరు -524 001.
ఫోన్ : 0861 - 2340032

# జమీన్‌రైతు




సంపుటి : 79 సంచిక 51 19-12-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

# కెసిఆర్ పొత్తు ఖరీదు వందకోట్లు!

ఇంతకాలం నోట్లు ఇచ్చి ఓట్లు కొన్నవారిని చూశాము. సూట్‌కేసులతో సంతోషపెట్టి పార్టీ టిక్కెట్లు కొనక్కొచ్చుకున్న వారినీ చూశాము. ఇప్పుడు ఎన్నికల పొత్తు కోసం డబ్బుతో బేరమాడే ఉదంతాలను చూడబోతున్నాము.

రాష్ట్రంలో ఈసారి రాజకీయ వాతావరణం కలగాపులగంగా, కలగూర గంప మాదిరి తయారైంది. కాంగ్రెస్, తెలుగుదేశం, ప్రజారాజ్యం పార్టీలు మూడూ సమఉజ్జీలుగా ఎన్నికల గోదాలో దిగుతున్నాయి. ముక్కోణపు పోటీ వల్ల, రాష్ట్రం మొత్తం మీద విజయావకాశాలు ఎవరివి అన్న మాట పక్కనపెట్టి, ఏ నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారో చెప్పడం కూడా కష్టంగా మారుతున్నది. దానితో ఏ పార్టీ కూడా ఒంటరిగా పోటీచేసే సాహసం చేయలేక పోతున్నది. చిన్నాచితక పార్టీలను కలుపుకొని, పొత్తులు పెట్టుకొని, ఉమ్మడిగా పోరాటం చేస్తే తప్ప నెగ్గుక రాలేమన్న భావన దాదాపు అందరిలో వుంది. ఈ అవకాశాన్ని లాభసాటి బేరంగా మలచుకోజూస్తున్నాడు తెలంగాణా రాష్ట్ర సమితి నేత కె.చంద్రశేఖర్ రావు.

తెలంగాణాలో టిఆర్‌ఎస్‌కు 20 – 25 శాతం ఓటు బ్యాంకు వుందన్నది ఎవరూ కాదనలేని నిజం. కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ వంటి జిల్లాలలో అయితే ఆ ఓటు బ్యాంకు 30 శాతం దాటి పోతున్నది. అందువల్ల టిఆర్‌ఎస్‌తో ఎవరు పొత్తు పెట్టుకొంటే, వారికి తెలంగాణాలో ఎదురు వుండదన్నది సర్వజనాభిప్రాయం. అందువల్లనే టిఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకోవాలని కాంగ్రెస్ సీనియర్లు అధిష్టానం వద్ద నెత్తి నోరు బాదుకొని మరీ చెప్తున్నారు. పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ అయితే, టిఆర్‌ఎస్‌తో పొత్తు లేకుంటే రేపటి ఎన్నికలలో తాను పోటీ చేయనని, ఒకవేళ పోటీ చేసినా గెలవడం సాధ్యం కాదని బహిరంగంగానే చెప్తున్నాడు. తెలుగుదేశం పార్టీ సంగతి చెప్పనే అవసరం లేదు. సిపిఐ, సిపిఎంలతో పాటు టిఆర్‌ఎస్‌ను కూడా తనతో కలుపుకపోవాలని తెగ ఆరాట పడుతున్నాడు చంద్రబాబు. ఇటువంటి మహాకూటమి రూపొందిస్తే తప్ప రాజశేఖరరెడ్డి ప్రభావాన్ని అధిగమించడం సాధ్యం కాదని భావిస్తున్నారాయన. మరొకప్రక్క ప్రజారాజ్యం పార్టీ కూడా టిఆర్‌ఎస్ కోసం తహతహలాడుతున్నది. చిరంజీవి నాన్చుడు వైఖరి వల్ల ఇప్పటికే వామపక్షాలను దూరం చేసుకొన్నది ప్రజారాజ్యం. కనీసం టిఆర్‌ఎస్‌తోనైనా జట్టు కడితే తప్ప తమ పార్టీకి రేపటి ఎన్నికలలో అధికార పీఠం దక్కదని బాగా అర్థమైపోయింది వారికి.

## డిఎస్‌కు నో ఎంట్రీ

తెలంగాణా పొత్తుల విషయంలో వైఎస్ వాదన నిర్వీర్యం చేయడానికి ఢిల్లీ వెళ్లిన పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్‌కు ఢిల్లీ పెద్దల వద్ద తీవ్ర నిరాదరణ ఎదురౌతున్నదని తెలుస్తున్నది. మూడు రోజుల పాటు ఎదురు చూసినా కనీసం అపాయింట్‌మెంట్ ఇచ్చి, మాట్లాడడానికి కూడా సోనియాగాంధీ ఇష్టపడలేదు. పార్లమెంటులో కల్సి మాట్లాడడానికి చేసిన ప్రయత్నం కూడా విఫలం కావడంతో చాలా అసహనంగా వున్నాడు డిఎస్. ఢిల్లీ పెద్దలందరూ వైఎస్ చెప్పింది తప్ప మరేమీ వినడానికి సిద్ధపడని పరిస్థితి చాలా దురదృష్టకరమని ఎపి భవన్‌లో కూర్చుని వాపోతున్నాడు డిఎస్.

మూడు ప్రధాన పార్టీలూ తన చేయి కోసం వెంపర్లాడడం కెసిఆర్‌కు ఎక్కడలేని బలాన్ని ఇస్తున్నది. అసలే, అహంకారానికి ప్రతిరూపం వంటి వాడు కెసిఆర్. తను లేకుండా ప్రధాన పార్టీలు రాజకీయం చేసే పరిస్థితి లేదని తేలిపోవడంతో, గర్వం మరింత నెత్తికి ఎక్కుతున్నది. ఈ అవకాశాన్ని ఇటు రాజకీయంగా, అటు ఆర్థికంగా ఉపయోగపెట్టుకొనేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. తెలుగుదేశం పార్టీతో టిఆర్‌ఎస్ జత కలవాలంటే, 50 సీట్లతోపాటు కనీసం వంద కోట్ల రూపాయలు ఎన్నికల నిధి సమకూర్చాలని షరతు పెట్టాడట కెసిఆర్. ఆయన నోటి వెంట ఈ మాట విని, అట్లనే నోరు తెరిచాడట చంద్రబాబు. రాజకీయాలలో గెలుపు కోసం చేతులు కలిపేటప్పుడు, ఏ పార్టీ అయినా సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాల కోసం ప్రయత్నం చేయడం మామూలు విషయం. కానీ సీట్లతో పాటు నోట్లు కూడా కావాలని అడగడం ఇదే ప్రథమం.

రేపటి ఎన్నికలలో వైఎస్ రాజశేఖరరెడ్డి విశ్వరూపం ప్రదర్శించబోతున్నాడని రాజకీయపరిశీలకులందరూ అంగీకరిస్తున్నారు. అధికార యంత్రాంగాన్ని, పోలీసు యంత్రాంగాన్ని కాంగ్రెస్ సేవాదళంగా మార్చడంతో పాటు, పెద్ద ఎత్తున డబ్బు క్రుమ్మరించబోతున్నారని అందరి భావన. ఈ డబ్బు పరిణామం ఎంత అన్న దానిపై ఎవరికి తోచిన లెక్కలు వారు చెప్తున్నారు. నియోజకవర్గానికి ఐదు నుంచి పది కోట్ల వరకు ఆయన ఖర్చు పెట్టబోతున్నారనే ప్రచారం వుంది. ఈ నేపథ్యంలో తన ఓటు బ్యాంకును పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలంటే, తమ అభ్యర్థులకూ చాలినంత ఆర్థిక సహాయం చేయక తప్పదనని, ఆ శక్తి తనకు లేదు కాబట్టి, ఎవరు వంద కోట్ల రూపాయలు ఇస్తే, వారితోనే జట్టు కాదంటానని చెప్తున్నాడట కెసిఆర్. ఆయనతో పొత్తు చర్చల కోసం వెళ్లిన తమ్మినేని సీతారాం, భూమా నాగిరెడ్డి ఈ మాట విని, బిత్తర పోయారు. సీట్ల గురించి అయితే తాము మాట్లాడగలం కానీ, నోట్ల సంగతి తమ పరిధిలో లేదని చెప్పి వెళ్లిపోయారట. ఆ తర్వాత

కొరవ 14వ పేజీలో






# కొత్తరూట్‌లో స్మగ్లింగ్

ఉదయగిరి రేంజ్ పరిధిలోని ఎర్ర చందనం అక్రమరవాణా చేసే స్మగ్లర్లు అధికారుల నిఘా పెరగడంతో కొత్త మార్గాలను అన్వేషిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా ఎర్రచందనం స్మగ్లింగ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. తమకు అనుకూలంగా

### ఎర్రచందనం స్మగ్లర్ల బరితెగింపు

వుండే అధికారులకు పెద్దమొత్తంలో లంచాలు ముట్టజెప్పి స్మగ్లర్లు యదేచ్ఛగా అక్రమరవాణా కొనసాగిస్తుండేవారు. అయితే గత కొంతకాలంగా అధికారులు కరకుగా డ్యూటీ చేస్తుండడంతో, తమ మాటవినే సిబ్బంది లేకపోవడంతో వారు కొత్త ఎత్తులు వేస్తున్నారు. బయటప్రాంతాల నుంచి కూలీలను తీసుకొని వచ్చి ఎర్రచందనం దుంగలను వివిధ వాహనాల ద్వార ఒంగోలు, కందుకూరుకు, అక్కడ నుంచి

తొరవ 14వ పేజీలో



నూళ్లూరుపేటలో జరిగిన రైతు ప్రోత్సాహక సభలో రైతులకు చెక్కులందజేస్తున్న రాష్ట్ర మంత్రి మారెప్ప, కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, ప్రక్కన నూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, సమాచార మంత్రి రామనారాయణరెడ్డి.

# వరినాట్లకు కూలీల కొరత

పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆర్థికంగా నష్టపోతున్న రైతులకు కూలీల కొరత అవస్థ పెడుతోంది. జిల్లావ్యాప్తంగా పలుప్రాంతాలలో కూలీలు దొరక్క రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ముఖ్యంగా ఆత్మకూరు పరిసర ప్రాంతాలలోని

### జిల్లా అంతటా ఇదే పరిస్థితి

రైతాంగం వరినాట్లు వేయలేక సతమతమవుతున్నారు. గతంలో కూలీలు దొరక్కపోతే ఇతర ప్రాంతాలు, జిల్లాల నుంచి వలస కూలీలను తీసుకొని వచ్చి పనులు చేయించుకొనేవారు. ప్రస్తుతం బయటప్రాంతాలలో కూడా కూలీలు దొరక్కపోవడంతో సకాలంలో నాట్లు వేయలేని దుస్థితి నెలకొనింది. గత ఏడాది ఎకరాకు 1100 రూపాయల నుంచి 1300 వరకు ఖర్చుకాగా ప్రస్తుతం 2వేల నుంచి 2300 వరకు కూలీ

తొరవ 14వ పేజీలో

# ప్రమాదపుటంచున వెంకటగిరి వంతెనలు

వెంకటగిరి పట్టణంలోని పలు వంతెనలు రక్షణ కరువై ప్రమాదపుటంచున వుంటున్నాయి. పట్టణ నడిబొడ్డులోని కాశీపేట వద్ద కైవల్యానదిపై వంతెన వద్ద వున్న అప్రోచ్‌రోడ్డు ప్రక్కన ఇదే పరిస్థితి. అక్కడవున్న కాలువకు రక్షణ గోడ నిర్మించక పోవడంతో ప్రజలు ప్రమాదాలకు గురౌతున్నారు. బంగారుపేట బైపాస్‌రోడ్డులో కూడా కాలువలకు రక్షణ గోడలు లేవు. నిత్యం వాహనాలు రద్దీగా తిరుగాడే ఈ వంతెనపై అధికారులు తగిన రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో నిత్యం ప్రమాదాలకు గురికావాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. కమ్మపాళెం, చింతగుంట వద్ద ఇదే పరిస్థితి. వెంటనే తగిన చర్యలు చేపట్టి ప్రజలు ప్రమా

### జనసమర్ధం గల ప్రాంతాల్లో రక్షణ గోడలేవి?

దాల బారినపడకుండా చూడాలని స్థానికులు కోరుకొంటున్నారు.



పెంచలకోనలో ఏర్పాటు చేసిన రాపూరు కాంగ్రెస్ కార్యకర్తల పరిచయ కార్యక్రమానికి తరలివెళ్తున్న రాజ్యలక్ష్మమ్మ, రామనారాయణరెడ్డి, అమరా శ్రీరాములు శెట్టి.

# వ్యాధులతో అల్లాడుతున్న పశువులు

ఉదయగిరి మండలంలో ఇటీవల కురిసిన వర్షాలు, వాతావరణంలో మార్పులు తదితర కారణాలతో పశువులు రకరకాల వ్యాధులతో సతమతమవుతున్నా విధులు నిర్వహించాల్సిన పశువైద్యులు మాత్రం అందుబాటులో వుండటం లేదు. మేకలు, గొర్రెలు, బర్రెలు పలురకాల వ్యాధులు సోకి చని

పోతున్నా ఆదుకోవాల్సిన వైద్యులు ఒక్కసారైనా గ్రామాల మొఖం చూడడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. కళ్ల ముందే తాము పెంచుకొంటున్న మూగ

తొరవ 14వ పేజీలో



నెల్లూరు జండావీధిలో లిమ్రా హెల్త్ కేర్ క్లినిక్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. ప్రక్కన క్లినిక్ నిర్వాహకుడు డాక్టర్ మహమ్మద్ అలీ, డాక్టర్ పర్వీన్, కార్పొరేటర్ నందాని బాష.

# రోడ్లు వేయకుండానే నిధుల స్వాహా!

ప్రజల సొత్తును దిగమింగేందుకు అవినీతిపరులు రకరకాల ప్రయత్నాలు, మోసాలు చేయడం చూస్తునే వుంటాం. కోవూరు మండలం లేగుంటపాడులో సిమెంటురోడ్డు వేయకుండానే వేలాది రూపాయలను స్వాహా చేసిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. లేగుంటపాడు దళితవాడలో సిమెంటురోడ్డు వేసినట్లు, నిధులు ఖర్చుచేసినట్లు రికార్డులు సృష్టించడమే కాక ఎంబుక్‌లో సైతం నమోదు చేసి స్వాహా చేసినా అధికారులు చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ రోడ్డు నిర్మాణానికి గాను 16వేల రూపాయల విలువ చేసే బియ్యం, 45 వేల రూపాయల నగదు విడుదల చేసి బొక్కేశారు.

### ఆదర్శ గ్రామం లేగుంటపాడు ఘనత

ఎంబుక్ నెం:2842లో సైతం రోడ్డుకు అయిన ఖర్చులను వ్రాశారు. కానీ పని చేపట్టినట్లు వ్రాసిన వీధిలో రోడ్డు అనేది కనిపించదు. అంటే అధికారులు ఎంతగా బరితెగించి అక్రమార్జనకు పాల్పడుతున్నది స్పష్టం అవుతోంది. సిమెంటు రోడ్డా... మావీధిలో ఎప్పుడేశారు అని ఆ ప్రాంతవాసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తు

తొరవ 14వ పేజీలో




కొత్తూరులోని ప్రియదర్శిని మహిళా మండలి నేతృత్వంలో నడిచే అనాథ వృద్ధుల ఆశ్రమంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న డాక్టర్ కె.లక్ష్మి, ప్రక్కన ఆశ్రమ నిర్వాహకులు పంబళ్లపల్లి అరుణమ్మ, పట్టాభిరామిరెడ్డి.

# ఆక్రమణల చెరలో ఆత్మకూరు

ఆక్రమణల చెరలో ఆత్మకూరు పట్టణం రోజురోజుకు కుంచించుకపోతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు ఇరుకిరుకుగామారి రాకపోకలకు ఇబ్బందిగా పరిణమించింది. ఎల్‌ఆర్‌పల్లి నుంచి పంచాయితీ బస్టాండు వరకు ఆక్రమణదారులు రోడ్డుపైకి దుకాణాలు ఏర్పాటుచేయడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నది. వాహనాలు నడిపేవారు రోడ్డు దాటను సర్కస్‌ఫీట్లు చేయాల్సి వస్తున్నది. గతంలో రోడ్డు కోసం 80 అడుగల నుంచి 100 అడుగులు వదలి పెట్టేవారు. అదికాస్త ఇప్పుడు 25 అడుగల నుంచి 40 అడుగులకు పరిమితమైందంటే ఎంతగా ఆక్రమణకు గురికాబడిందో తెలుస్తోంది. పట్టణంలో కొంత

### ఎల్‌ఆర్‌పల్లి నుంచి పంచాయితీ బస్టాండ్ వరకు అంతే...

మేర ఆర్‌అండ్‌బిరోడ్డు, మరికొంత పంచాయితీకి సంబంధించిన రోడ్డు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులెవ్వరూ ఈ ఆక్రమణల గురించి పట్టించుకోకపోవడం వారి అసమర్థతను, నిర్లక్ష్య వైఖరిని తెలియజేస్తున్నది. పంచాయితీ కాలువలు, బావులు, చివరకు విద్యుత్ స్తంభాలు, చెట్లతో సహా ఆక్రమించ

తొరవ 14వ పేజీలో

# పోలీసు అధికారుల సంఘానికి కొత్త కార్యవర్గం



జిల్లా పోలీసు అధికారుల సంఘానికి ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులతో ఎస్పీ మల్లారెడ్డి, ఎఎస్పీ కనకారావు.

నెల్లూరు జిల్లాలో పోలీస్ అధికారుల సంఘం ఎన్నికలు ఎక్కడలేని ఉత్కంఠతను రేకెత్తించాయి. గతంలో ఈ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా నెల్లూరు వన్‌టౌన్ ఎస్ఐ విజయభాస్కర్‌రెడ్డి పని చేశారు. ఉపాధ్యక్షునిగా, కోశాధికారిగా గంగాధరం ఎన్నోఏళ్లుగా పని చేస్తు

## గట్టి నాయకులనే ఎన్నుకొన్నారు

న్నారు. 14వ తేదీ జరిగిన ఈ సంఘం జిల్లా ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు శ్రీహరి ప్యానల్ తరపున నిలబడిన మాధవరెడ్డి అధ్యక్షునిగా, మాణిక్యరావు కార్యదర్శిగా, ప్రసాద్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. జిల్లావ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల నుంచి ఎన్నికైన 61 మంది సభ్యులు, 13 మంది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఈ కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా ఎ.అంజిరెడ్డి, ఎ.గంగాధర్, సంయుక్త కార్యదర్శిగా షేక్.నాగూర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె.ఎల్.నరసయ్యలు ఎన్నికయ్యారు. అధ్యక్ష, కోశాధికారులుగా ఎంపికైన మాధవరెడ్డి, ప్రసాద్‌లు గట్టి పోలీసులే. గతంలో ఎస్పీగా పని చేసిన లక్ష్మీరెడ్డిపై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. నెల్లూరు పోలీసు అధికారుల సంఘం నేతలు గంగాధరం, శ్రీహరిలు ఈసారి రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యేట్లున్నారు. విజేతలను ఎస్పీ మల్లారెడ్డి, ఎఎస్పీ జె.కనకారావు అభినందించారు.



# కల్లూరుపల్లిలో ప్రభుత్వ స్థలం కబ్జా!

నెల్లూరు కల్లూరుపల్లిలో కోట్లాది రూపాయలు విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జాదారులు ఆక్రమించి దర్జాగా ఇల్లు కట్టుకొంటున్నారు. ఈ స్థలం విలువ ఐదు కోట్ల రూపాయలు చేస్తుంది. కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీకి సమీపంలో సర్వే నెం.81లో ఏడెకరాల ప్రభుత్వ భూమి వుంది. రైల్వే శాఖకు చెందిన ఈ భూమిని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కొందరు తెలుగు నాయకులు ఆక్రమించారు. ఈ విషయమై రైల్వేశాఖ, రెవిన్యూశాఖకు లేఖ వ్రాయడంతో ఈ భూమిని తిరిగి రెవిన్యూశాఖ స్వాధీనం చేసుకొంది. ఈ భూమిలో మూడు ఎకరాలు రైల్వేశాఖ తన ఆధీనంలో పెట్టుకొని మిగతా భూమిని రెవిన్యూశాఖకు అప్పగించింది. ఈ వ్యవహారాన్ని లోతుగా అధ్యయనం చేసిన అధికార పార్టీ నాయకుడు కొన్ని తప్పుడు రికార్డులు సృష్టించి నాలుగు ఎకరాల భూమి చుట్టూ ఫెన్సింగ్ వేశాడు. ఈ పనికి పంచాయితీ, స్థానికులు అడ్డుకొన్నా ఫలితం లేకుండా

## పట్టించుకోని రెవిన్యూ అధికారులు

పోయింది. దురాక్రమించుకొన్న నేత వెనుక అధికార పార్టీ నాయకుడున్నాడని రెవిన్యూ అధికారులు వూరకుండి పోయారు. ఇదే అలుసుగా భావించిన ఆయన పక్కా భవన నిర్మాణాలు చేసేస్తున్నాడు. కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమిపట్ల ఇంత వుదాసీనత పనికిరాదు. తక్షణ చర్యలకు ఉపక్రమించకుంటే రెవిన్యూశాఖ పరువు పోతుంది.

## శృతిమించుతున్న ఈవ్‌టీజింగ్

వరంగల్ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థినులు స్వప్నిక, ప్రణీతలపై ప్రేమోన్మాది శ్రీనివాస్, అతని మిత్రులు యాసిడ్ దాడి చేయడం యావత్ ఆంధ్ర దేశాన్ని కలచివేసింది. ఈ ఉన్మాదులు తర్వాత పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడం తెలిసిందే. ఈ పరిస్థితులలో కళాశాలలు, ఉద్యోగాలకు వెళ్లే విద్యార్థి

తొరవ 14వ పేజీలో

# హిందీ టీచర్ లేక ఇక్కట్లు!



విద్యా సంవత్సరం మరో మూడు నెలల్లో ముగియనుంది. అయినా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చలేకపోతున్నారు. టీచర్లు లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదు. ఫలితంగా మార్చి నెలలో పదవ తరగతి పరీక్షలు వ్రాయా

## సుంకుచెంగన్న శెట్టి స్కూల్ విద్యార్థులకు కష్టాలు

ల్సిన విద్యార్థులు నానాపాట్లు పడాల్సి వస్తుంది. నెల్లూరు మద్రాస్ బస్టాండ్ సమీపంలోని సుంకుచెంగన్న హైస్కూలులో హిందీ బోధించే ఉపాధ్యాయుడు లేడు. ఇక్కడ పనిచేస్తుండిన హిందీ ఉపాధ్యాయుడిని మూలాపేటలోని ఇఎస్ఆర్ఎం స్కూల్‌కు డిప్యుటేషన్‌పై పంపారు. మరో హిందీ టీచర్‌ను నియమించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. సుంకుచెంగన్న హైస్కూల్‌లో పదవ తరగతి చదివే విద్యార్థులు 120 మంది వున్నారు. వీరంతా మార్చి నెలలో పరీక్షలు వ్రాయాలి. పాఠ్యాంశాలు బోధించకుండా ఎలా పరీక్షలు వ్రాయాలి. ఇప్పటికైనా విద్యాశాఖలోని వున్నతాధికారులు జోక్యం చేసుకొని ఈ సమస్య పరిష్కరించాల్సి వుంది. లేకుంటే పేద విద్యార్థుల జీవితాలు దెబ్బతింటాయి.

## కానిస్టేబుళ్లుగా ఎంపికైన ఇద్దరికి హెచ్‌ఐవి!

నెల్లూరులో ఎయిడ్స్ మహమ్మారి నిశ్శబ్దంగా వ్యాపిస్తుందనడానికి మరో కోణం వెలుగు చూసింది. జిల్లాలో ఇటీ

తొరవ 14వ పేజీలో





ఏ దేశ మేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

పాఠకులకు ప్రత్యేక కానుక

డెబ్బయ్ తొమ్మిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో ప్రత్యేక కానుకగా "సెల్లో" హాట్ పాట్ అందిస్తున్నాము.

1-12-2008 నుండి 31-3-2009 కాలంలో
చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200/- | జీవిత చందా రూ.1000/-

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

Registered : RN 1156 / 57
No. PLG / NL / 9 - 8 / 06


# మళ్లీ మెలికపడిన మేయర్ తొలగింపు వివాదం



నెల్లూరు మేయర్ పులిమి శైలజారెడ్డిని పదవి నుంచి తొలగించాలని ఎమ్మెల్యే ఆనం వివేకానంద రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు మరొకసారి మెలిక పడింది. ఆమెకు ప్రభుత్వం షోకాజ్ నోటీసు ఇవ్వడం, దాన్ని కొంత కాలం హైకోర్టు నిల పడం, తర్వాత ఇచ్చిన తీర్పులో ఆమెపై జరిగిన విచారణా నివేదికలు ఆమెకు అంద జేసి, తాజాగా సమాధానం స్వీకరించాలని ఆదేశించడం, దానిపై ఆమె సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయడం తెలిసిన సంగతే. ఈ పిటిషన్ మీద 15వ తేది సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

ఈ కేసులో మేయర్ తరుపున ప్రధానంగా రెండు అంశాల మీద వాదన చేస్తున్నారు ఆమె న్యాయవాదులు. మొదటిది - మేయర్‌ల తొలగింపుకు ప్రభుత్వానికి అధికారం కల్పిస్తున్న మునిసిపల్ చట్టంలోని 679-బి అధికరణాన్ని కొట్టివేయడం; రెండవది - తనకిచ్చిన షోకాజ్ నోటీసు వెనుక ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ప్రోద్బలం, దురుద్దేశాలు దాగి వున్నాయన్న ఆరోపణ.

ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసు మీద ప్రభుత్వాన్ని వివరణ కోరడానికి ఇప్పటికే హైకోర్టు అనుమతి ఇచ్చినందు వల్ల, ఈ దశలో తాము జోక్యం చేసుకోవలసిన అవసరం లేదని భావించి కేసు కొట్టివేసినది సుప్రీంకోర్టు. అయితే, తన షోకాజ్ నోటీసు విషయంలో చేస్తున్న అభ్యంతరాల మీద తాజాగా మరొకసారి సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు సమర్పించడానికి మేయర్‌కు అనుమతి మంజూరు చేశారు న్యాయమూర్తులు. ఆ అధికారులు ఆమె లెవనేత్తిన అభ్యంత రాలపై విచారణ జరిపి, తగుచర్య తీసుకోవాలని ఆదేశిం చారు. ఈ దరఖాస్తు సమర్పించడానికి మేయర్‌కు నాలుగు వారాల వ్యవధి కూడా మంజూరు చేశారు. సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బాలకృష్ణన్, జస్టిస్ సదా

తొరవ 14 పేజీలో







Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore